నియామక పత్రాలు పొందిన నర్సింగ్ ఆఫీసర్లతో డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు

నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలు

జనగామ చౌరస్తా, మే 3 : జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా వివిధ కేటగిరీల్లో ఎంపికైన 33 మంది అభ్యర్థుల్లో 26 మందికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు నర్సింగ్ ఆఫీసర్లుగా శనివారం నియామక పత్రాలు అందజేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ కే మల్లికార్జున్‌రావు తెలిపారు. మిగిలిన వారికి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నియామక పత్రాలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియామక పత్రాలు పొందిన నర్సింగ్ ఆఫీసర్లు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ హేమ నాయక్ పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

బాధితుడు వంగ సతీశ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘనపురం, మే 3 : నెల్లుట్లలో వేర్వేరుగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం పరామర్శించారు. నెల్లుట్లకు చెందిన వంగ సతీశ్‌తో పాటు ఎండీ రియాజ్, చీటూరి ఎల్లయ్యను పరామర్శించారు. బాధితులను పార్టీ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, గండి యాదగిరి, సుధీర్‌రెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, నల్ల రాహుల్, నల్ల లక్ష్మయ్య, నల్ల మైసయ్య, మారబోయిన కొమురయ్య, లింగమూర్తి, మల్లికార్జున్, జగ్గం అశోక్, నరేశ్, నల్ల సుధీర్, అమృత్, రాజేశ్ పాల్గొన్నారు.

7న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

రఘునాథపల్లి, మే 3: మండలంలోని కోమాల్లలో ఈ నెల 7న శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు అర్చకుడు పెంట కృష్ణమూర్తి, నిర్వాహకులు వలబోజు వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలోని పోచ్చమ్మ ఆలయం ఆవరణలో ఉదయం 11.15 గంటలకు కల్యాణం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమం అనంతరం అన్నదానం ఉంటుందని ఆయన వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

PLOT FOR SALE

★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

WANTED

jobs Apply Now!

★Hema Hyundai needs for Workshop Ac Junior Tech - 1 & Junior Tech - 1 ITI must, Alignment Tech - ITI or min 1 Yr Exp. Washing Helper - 1, No Exp, Night Security - 1 No Exp. Walk in Interview with resume on 05th & 06th May 2025 between 11am to 6pm. Cont: Hema Hyundai Service Shed No B-5, Industrial estate, Mulugu Road, Wgl. Cell : 97030 4868.
NTW-000

★Hema Motors needs Sales Executive : Any Degree 2 wheeler must, Cashier: Good Knowledge in Ms-Office and Tally. Walk in Interview with resume on 05th & 06th May 2025 between 11 am to 6.pm. Cont: Hema Motors Pvt Ltd, Opp: Govt ITI, Mulugu Road, Wgl, Cell: 8008204442, 9154921941.
NTW-000

★Urgent requirement for ICICI, HDFC, AXIS INDUSIND BANK'S LOANS. DSA EXP. & FRESHER FEMALE TELE-CALLERS SAL.+INC.etc... JOB LOCATION: HNK CONT: +91 9182172367.
NTW-000

★మహబూబాబాద్‌లోని హేమ హుండాయ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైనా డిగ్రీ. పూర్తి వివరాలకు బయోడేటాతో 5th & 6th May 2025 నాడు ఉ|| 11 గం.ల నుండి సా|| 4 గం.ల వరకు సంప్ర: హేమ హుందాయ్. సోనాలిక ట్రాక్టర్ షోరూం ఎదురుగా, ఇల్లెందు బైపాస్ రోడ్డు, మహబూబాబాద్. సెల్ : 8008204443.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పక్క రైతు నుంచి బావిలో నింపుకుంటున్న నీరు

ఎండిపోయిన ఆడ,మగ వరి చేను

నీరు లేక వృథాగా ఉన్న పంట కాలువ

కాల్వ పారదు.. పంట పండదు

- ఒక్క తడి నీటికి రూ.1500 చెల్లిస్తూ వ్యవసాయం
- పక్క రైతు బావి నుంచి తన బావి నింపుకొంటున్న రైతు
- ఎండిన ఆడ, మగ వరి పంట
- సుమారు రూ.5లక్షల నష్టం
- సముద్రాల గ్రామానికి చెందిన రైతు ఆవేదన



తను నివసిస్తున్న తడకల ఇంటి వద్ద ఎల్లస్వామి

స్టేషన్ ఘన్‌పూర్, మే 3 : మొన్నటి వరకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులకు పెట్టుబడి పెట్టాలంటేనే భయమేసేది. కానీ, ఇప్పుడు సాగునీరుకు కూడా పెట్టుబడి పెట్టలేని పరిస్థితి వచ్చింది. వేసిన పంటలను కాపాడుకొని, లాభం రాకున్నా, పెట్టుబడైనా వస్తదని, వరి చేనుకు ఒక్కతడికి రూ.1500 చెల్లిస్తూ వ్యవసాయం చేస్తున్నానని, అయినా పంటలు ఎండిపోయి అప్పుల్లో కూరుకుపోతున్నానని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన బుంగ ఎల్లస్వామి భార్య 12 ఏళ్ల క్రితం చనిపోయింది. దీంతో తనకున్న2.05 ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పెంచుతున్నాడు. అతడికి ఉండడానికి పక్కా ఇల్లు కూడా లేదు. రేకులు, తడకలతో గుడిసె వేసుకుని ఉంటున్నాడు. భూమిలో కొంత అమ్మి ఇల్లు కట్టుకుంటామంటే పిల్లల భవిష్యత్ కోసం అమ్మకుండా గుడిసెలోనే ఉంటున్నాడు. వ్యవసాయాన్నే నమ్ముకున్న ఎల్లస్వామికి ఏటా అప్పులే తప్ప, పది పైసలు లాభం వచ్చింది లేదు. అప్పులు ఎక్కువై, మిత్తీలు పెరిగిపోతుండడంతో తన రెండు ఎడ్లను అమ్మి వాటిని చెల్లించాడు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలో వానకాలం, యాసంగి పంటలకు దేవాదుల కాలువల ద్వారా సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రచారం చేయడం, వర్షాలు పడుతాయని నమ్మి, మంచిగా పంటలు పండితే చిన్నగా ఇల్లు కట్టుకుంటానని ఎల్లస్వామి అనుకున్నాడు. దీంతో తన భూమితో పాటు ఎనిమిది ఎకరాలను కౌలుకు తీసుకుని ఏడు ఎకరాల్లో ఆడ, మగ వరి పెట్టాడు. గ్రామంలో నాలుగు చెరువులు ఉన్నప్పటికీ స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి ఎల్2 కెనాల్ ద్వారా చెరువులను నింపకపోవడంతో భూగర్భ జలాలు అడిగంటి పోయాయి. రెండు నెలలుగా సాగునీరు లేక నాలుగు ఎకరాల్లో వరి ఎండిపోయింది. ఉన్న మూడు ఎకరాల వరిని కాపాడుకోవడం కోసం పక్క రైతుకు ఒక్క తడికి రూ.1500 చెల్లిస్తూ అతడి వ్యవసాయ బావి నుండి తన బావిలోకి నీరు నింపుకుని వరిని కాపాడుకుంటున్నాడు. అయినా జనగామలో తెచ్చిన ఆడ, మగ వరి విత్తనాలు ఫెయిల్ అయ్యాయని, మగ వరి మాత్రమే గింజలు పెడితే, ఆడ వరి గింజలు పెట్టలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటి వరకు మొత్తం రూ.ఐదు లక్షల వరకు పెట్టుబడి పెట్టానని, నాలుగు ఎకరాలు ఎండిపోకుంటే సుమారు రూ.ఐదు లక్షల వరకు వచ్చేవని వాపోయాడు. సాగు తప్ప , వేరే పని రాక విధిలేక వ్యవసాయం చేస్తున్నానని చెప్పాడు. సాగు నీరు అందించి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అనుకుంటే, సాగునీరు అందించకుండా కఠినంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించాడు. భూమిని నమ్ముకున్న రైతులు ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ ఉండదని ఆయన అన్నారు.

ఈత కొడుతూ ఫిట్స్‌తో యువతి మృతి

అఖిల(ఫైల్)

దేవరుప్పుల, మే 3 : ఈత కొడుతుండగా ఫిట్స్ వచ్చి యువతి మృతిచెందిన ఘటన చినమడూరులో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన కంకటి రాములు-విజయ దంపతులకు ముగ్గురు కుమార్తెలు కాగా, చిన్న కుమార్తె కంకటి అఖిల(23) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నది. తన అక్క నిశ్చితార్థానికి శుక్రవారమే గ్రామానికి వచ్చింది. వేసవి దృష్ట్యా ఆటవిడుపుగా ఇంటికి సమీపంలో ఉన్న తోటబావికి ఈత కొట్టేందుకు శనివారం సాయంత్రం వెళ్లింది. కాగా, అఖిల బావిలో ఈత కొడుతుండగా ఫిట్స్ రావడంతో ఒక్కసారిగి మునిగి పోయి ప్రాణాలు విడిచింది. ఈ ఘటన చినమడూరులో విషాదం నింపింది. అక్క వివాహ నిశ్చితార్థానికి వచ్చిన అఖిల ఇలా మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. కాగా, అఖిల మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జనగామ ఏరియా దవాఖానకు తరలించి, అనంతరం గ్రామానికి తీసుకొచ్చారు.

పోక్సో కేసు నమోదు

బచ్చన్నపేట, మే 3 : ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. మండలానికి చెందిన బాలికను జగదేవ్‌పూర్ మండలానికి చెందిన యువకుడు కిడ్నాప్ చేయగా పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఏఎస్సీ పండరీ చేతన్ నితిన్ ఆధ్వర్యంలో విచారణ చేపడుతున్నారు.

పోలీసుల అదుపులో ముగ్గురు

బచ్చన్నపేట, మే 3 : మండలంలోని చిన్నరామన్‌చర్ల ఆలయంలో జరిగిన చోరీ కేసులో అదే గ్రామానికి చెందిన ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో దొంగతనం జరిగిన కేసులో అచ్చిన సంపత్, తుర్కపల్లి సిద్ధులు, బండ సిద్ధులుపై అనుమానం ఉన్నందున, వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

12న గురుపూజోత్సవం

బచ్చన్నపేట, మే 3 : అచల యోగా ఫౌండేషన్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్ కర్మాన్‌ఘాట్ శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో గురుపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ గౌలిపూర భక్తమండలి ఒక ప్రకటనలో తెలిపింది. వివేకానంద ఆగోలు సంగయాఖ్య యోగీశ్వరుల వారి గురుపూజ మహోత్సవానికి భక్తులు తరలిరావాలని కోరారు. ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయని కమిటీ వెల్లడించింది.

సీజ్ చేసిన ట్రాక్టర్‌తో ఎస్సై సృజన్‌కుమార్

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరుప్పుల, మే 3 : నీర్మాలలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, పోలీస్‌స్టేషన్ తరలించారు. గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొప్పుల భిక్షపతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. అనుమతి ఉంటేనే వాగు నుంచి ఇసుకను తరలించాలని, లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. కాగా, పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టేబుల్ అశోక్ ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ చౌరస్తా, మే 3 : ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకంపై అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో 13 మంది, స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలో 17 మంది, పాలకుర్తి నియోజకవర్గంలో 10 మంది పరిశీలన అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను గుర్తించాలని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అర్హుల జాబితా రూపొందించాలని ఆదేశించారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, అధికారులు సర్వే చేసిన వివరాలకు సంబంధించిన పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. గ్రామాల వారీగా సర్వే పూర్తికాగానే అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

రైతులకు యూనిక్ ఐడీ

వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి రైతుకు 11 నంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య(యూనిక్ కోడ్) గుర్తింపు కార్డును ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరాలతో ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రైతు విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడీ)ను పొందడానికి సంబంధిత రైతు తన ఆధార్ కార్డుతో పాటు భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేసి ఉన్న మొబైల్ నంబర్‌తో సమీపంలో ఉన్న వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి, ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడుత లబ్ది పొందడానికి ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తప్పనిసరిగా నమోదై ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

వీఎస్సార్. నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ కాలేజీల్లోనే నాణ్యమైన విద్య

బచ్చన్నపేట, మే 3 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని చేర్యాల జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీధర్, శ్వేత అన్నారు. శనివారం మండలంలోని కట్కూర్, వీఎస్సార్ నగర్‌లో వారు ఇంటింటా అడ్మిషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలకు వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలోనే చేరాలన్నారు. క్రమశిక్షణతో పాటు మెరుగైన బోధన ఉంటుందని, ఉచిత బస్‌పాస్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌లు ఉంటాయని తెలిపారు. ఎంపీసీ, సీఈసీ గ్రూపులతో పాటు ఒకేషనల్ విభాగంలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అధ్యాపకులు స్వప్న, శ్రీదేవి, అనూష పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రఘునాథపల్లి, మే 3 : మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు నిర్వహించే దుర్గా మాత ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేశ్ యాదవ్ సూచించారు. శనివారం రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. పార్టీలకతీతంగా ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్‌మణి కంఠ, కోల్ల రవిగౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల నేతల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం వన భోజనాలు ఉంటాయని వెల్లడించారు. అన్ని పార్టీల నేతలు విజయవంతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు పోకల శివకుమార్, భాష్మియా, పోరెడ్డి రాఘవరెడ్డి, రాములు, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

జఫర్‌గఢ్, మే 3 : మండలంలోని మోడల్‌స్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్ అధ్యక్షతన ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు చెందిన 81 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 30 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఇందుకు కృషి చేసిన, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ శ్రీకాంత్ అభినందించారు.

కస్తూర్బాలో విద్యార్థినుల సంబురాలు

లింగాలఘనపురం : కస్తూర్బా పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ అన్నపూర్ణ శనివారం అభినందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ పాఠశాల నుంచి 39 మంది మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. ఓ విద్యార్థిని 565 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలువగా, మరో 22 మంది 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారని తెలిపారు.

జఫర్‌గఢ్ : మోడల్ స్కూల్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

లింగాలఘనపురం : కస్తూర్బాలో సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థినులు, సిబ్బంది

మోడల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

నర్మెట, మే 3 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజీలో 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం ఈ నెల 5 నుంచి 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ఇంగ్లిష్ మీడియంలో 40 సీట్ల చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా మే 26న కళాశాల నోటీసు బోర్డులో ప్రదర్శిస్తామని, 27 నుండి 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. సీట్ల కేటాయింపు ఎస్ఎస్‌సీ మెరిట్ ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శిక్షణకు హాజరైన ఇన్విజిలేటర్లు

ఆల్ ది బెస్ట్

- నేడు నీట్ ప్రవేశ పరీక్ష
- జిల్లాలో 2 పరీక్ష కేంద్రాలు
- అభ్యర్థులు 582.. ఇన్విజిలేటర్లు 49

జనగామ చౌరస్తా, మే 3 : ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీయూఎంఎస్, బీఎస్ఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి వైద్య విద్య యూజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్-2025)ను ఆదివారం జనగామ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ నర్సయ్య తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలతో పాటు పెంబర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ కేంద్రాల్లో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో 582 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెంటర్‌లో 504 మంది, మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ కేంద్రంలో 78 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ కోసం 49 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్ష పకడ్బందీగా జరుగుతుందని పేర్కొన్నారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తుతో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. శనివారం ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీసీడీవో గౌసియా బేగం, చీఫ్ సూపరింటెండెంట్ రవీంద్ర నాయక్, డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మీ అనురాధ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ మెంబర్ కరుణాకర్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీవో వెంకన్న

5 నుంచి గ్రామ సభలు

స్టేషన్‌ఘన్‌పూర్, మే 3 : భూ భారతి గ్రామ సభలను ఈ నెల 5 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెండో విడుతలో స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఎంపికైనట్లు తెలిపారు. భూ సమస్యలు లేని మండలంగా చేయడానికి ఇది మంచి అవకాశమన్నారు. ఈ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5న విశ్వనాథపురం, కొత్తపల్లి, 6న తానేధార్‌పల్లి, రాఘవాపూర్, 7న నమిలిగొండ, మీదికొండ, 8న స్టేషన్ ఘన్‌పూర్(రైతు వేదిక), చాగల్లు(రైతు వేదిక), 9న పాంనూర్, తాటికొండ, 12న సముద్రాల, శివునిపల్లి, 13న ఇప్పగూడం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు ఆర్డీవో వివరించారు.

శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులు

కూనూరులో బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

జఫర్‌గఢ్, మే 3 : మండలంలోని కూనూరు పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదెప